క్లుప్తంగా

క్రికెట్ కిట్ పంపిణీ


కిట్ అందిస్తున్న సనగర కోటి

టంగుటూరు: మండలంలోని వల్లూరు గ్రామంలోని సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు క్రీడా వస్తువులు గురువారం పంపిణీ చేశారు. గ్రామంలో క్రికెట్ పోటీల క్రీడాకారులకు వైఎస్సార్ సీపీ నాయకులు బూట్లు, బ్యాట్లు, క్రీడా దుస్తుల ఇతర వస్తువులు మొత్తం రూ.20 విలువైన సామగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి వల్లూరి పద్మ, ఎంపీటీసీ యలసిరి సత్యవాణి, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ సనగర కోటి, నాయకులు కుందం హనుమారెడ్డి, వి. మధు, మదుమాల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: మున్సిపాలిటీ పరిధిలో 7 రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం శంకుస్థాపన చేశారు. 7వ వార్డు కొత్తూరులో రోడ్డుకు, 2 డ్రైనేజీ కాలువలకు, 5వ వార్డు కనకనకట్నంలో రోడ్డు, డ్రైనేజీ కాలువకు, 8,9 వార్డులో 3 రోడ్లకు, 6 డ్రైనేజీల కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరిలో పూర్తిస్థాయిలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. కనిగిరి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, సానికొమ్ము రంగనాయకులరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ పేరుగు మురళీకృష్ణా, పులి శాంతి, మాణిక్యరావు, తమ్మినేని సుజాత, జెడ్పీటీసీ కస్తూరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, తిరుపతయ్య, వేల్పుల వెంకటేశ్వరెడ్డి, పెన్నా ఏడుకొండలు, నక్క రామకృష్ణ, కౌన్సిలర్ శ్రీరామ సతీష్, డాక్టర్ రసూల్, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు వివేకానంద స్ఫూర్తి


వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. వివేకానంద జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వివేకానందుని ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని ప్రపంచం మొత్తం చాటిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, సానికొమ్ము రంగనాయకులరెడ్డి, ధనుంజయుడు, బాలకృష్ణ, నాయకులు వైఎం ప్రసాద్‌రెడ్డి, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జరుగుమల్లిలో గడప గడపకు..

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి మండల కేంద్రంలో ఈనెల 13వతేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ జరుగుమల్లి మండల కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రకటనలో కోరారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి


మొగుళ్లూరు ఎస్సీ కాలనీలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

గుడ్లూరు: నవరత్నాల ద్వారా గడప గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని, ఆ ఫలాలు అందుకున్న ప్రతి ఒక్కరిలో వెలుగులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని నాయుడుపాలెం సచివాలయ పరిధిలోని మొగుళ్లూరులో గురువారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డితో పాటు నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మూరు కనకరావులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వారు పొందిన సంక్షేమ పథకాలు వివరాలను ఎమ్మెల్యే వివరించి బుక్‌లెట్లు అందచేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఇళ్లు నిర్మించుకున్నా ఇప్పటి వరకు బిల్లులు రాలేదని, టీడీపీ హయాంలో కట్టుకున్న ఇళ్లకు బిల్లులు రాలేదని, అధికారులను అడిగితే మీ బ్యాంకు ఖాతాలకు జమఅయినట్లు చెబుతున్నారని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై విచారణ చేసి లబ్ధిదారులకు బిల్లు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాలనీలో కొన్ని చోట్ల సిమెంట్ రోడ్లు లేవని వాటిని నిర్మించాలని ప్రజలు తెలియచేయగా ఆయన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను, ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పులి రమేష్, సర్పంచ్ సూరే పద్మావతి, గ్రామ మాజీ సర్పంచ్ జంపని నరసరాజు, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, వైద్యాధికారి మారుతీరావు, ఏఓ రవికుమార్, ఏఈలు ఇమ్మానియేలు, శ్రీనివాసరావు,రాజశేఖర్, వెంకటేశ్వర్లు, ఏపీఓ వినయ్, ఏపీఎం అశోక్, సూపర్‌వైజర్ నీలాంబరీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ క్రిష్ణయాదవ్, మీడియా అధికార ప్రతినిధి బిల్లా రమణయ్య, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు,వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జనరంజక పాలన


లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

హనుమంతునిపాడు: అర్హత కలిగిన ప్రతి పేదవానికి రాజకీయాలకు, పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. కోటతిప్పల, రశీదుపురం, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికివెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, వారు పొందిన లబ్ధిని వివరించారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, పింఛన్లు, సున్నా వడ్డీ పథకం, రైతు భరోసా, పేదలందరికీ పక్కా గృహాలు వంటి సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. నాడు ప్రతిపక్షనేతగా ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు, మ్యానిఫెస్టోలోని హామీలను 98 శాతం నెరవేర్చిన ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మలు, అన్నదమ్ముల ఆశీస్సులతో 2024లో జరిగే ఎన్నికల్లో జగన్ మరలా ముఖ్య మంత్రి అవుతారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని త్వరత గతిన పరిష్కరించేందుకే ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దేశంలోనే గొప్పగా సచివాలయ వ్యవస్థను, వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి 4 లక్షల మందికి పైచిలుకు ఉద్యోగాలిచ్చిన ఘనత కూడా సీఎం జగన్‌కే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. టీడీపీ నాయకులు చేసే మోసపూరిత ప్రచారాలు, చెప్పే మాటలు నమ్మవద్దని వచ్చే ఎన్నికలే టీడీపీకి చివరివన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, ఎంపీడీఓ జీవీ కృష్ణారావు, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, యూత్ అధ్యక్షులు భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేశపోగు గురుప్రసాదు, సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు గాంఢ్ల పర్తి ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు


క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

సీఎస్‌పురం: మండలంలో క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలో మూడు చోట్ల క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. కోవిలంపాడు యూత్ ఫోర్స్ ఫౌండేషన్ (కెవైఎఫ్) ఆధ్వర్యంలో కోవిలంపాడులో, ఆర్ఎస్‌వీజే మెగా క్రికెట్ పోటీలు స్థానిక డీజీపేట రోడ్డులో, ఆర్ఎస్ రాయల్ ఎస్‌వీ ప్రసాద్ స్మారక క్రికెట్ పోటీలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నారు. కెవైఎఫ్ ఆధ్వర్యంలో కోవిలంపాడులో నిర్వహిస్తున్న పోటీల్లో గురువారం కోవిలంపాడు- మిట్టపాలెం, టీచర్స్ లెవెన్- కోవిలంపాడు బబ్లూ, డాన్ శ్రీను సీఎస్‌పురం- దడ యూత్ సీఎస్‌పురం, డీజీపేట- మిట్టపాలెం జట్లు పోటీ పడగా కోవిలంపాడు, టీచర్స్ లెవెన్, దడయూత్ సీఎస్‌పురం, మిట్టపాలెం జట్లు విజయం సాధించాయి. నవీన్‌రెడ్డి, శ్రీకాంత్, గోను విజయ్, నారాయణలు అంపైర్లుగా వ్యవహరించారు. ఆర్ఎస్‌వీజే వారు నిర్వహిస్తున్న పోటీల్లో కొండబోయినపల్లి- ఎంఎస్ఆర్ కనిగిరి జట్లు పోటీ పడగా ఎంఎస్ఆర్ కనిగిరి జట్టు విజయం సాధించింది. నాగార్జున, బాలాజీలు అంపైర్లు గా వ్యవహరించారు.

ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి


వృద్ధురాలికి నమస్కరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరికూటి

జరుగుమల్లి (సింగరాయకొండ): పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, ఇందుకోసం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. జరుగుమల్లి మండల కేంద్రంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో వరికూటి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయ సాధనలో భాగంగా అర్హులైన ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. కాని కొన్ని సాంకేతిక కారణాల వలన కొంతమందికి అర్హత ఉండి అందలేదని అటువంటి వారిని గుర్తించేందుకే కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. గతంలో టీడీపీ జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి కేవలం వాళ్ల అనుచరులకే పథకాలు అందించేవారని గుర్తుచేశారు. నేడు గ్రామ వలంటీర్లకు తోడు గ్రామ సారథులు, సచివాలయ కన్వీనర్లను నియమించి మరింత పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామ తెలిపారు. కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలను ప్రభుత్వం సమకూరుస్తుందని వివరించారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జరుగుమల్లి సొసైటీ అధ్యక్షుడు దగ్గుమాటి బుసిరెడ్డి, ఎంపీడీవో పి రామకృష్ణ, అనిల్‌కుమార్ రెడ్డి, కె హర్షవర్ధన్ రెడ్డి, బద్రీ, కృష్ణారెడ్డి, జయరామిరెడ్డి, పి అనూరాధ, పి వెంకట సుబ్బారెడ్డి, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

టంగుటూరు: పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. గురువారం టంగుటూరులోని చాకలపాలెంలో పేకాట ఆడుతున్నారని సమచారం రావడంతో ఎస్సై ఖాదర్‌బాషా తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 2910 నగదు, సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనునట్లు ఎస్సై తెలిపారు.

సింగరాయకొండ: మండలంలోని పేకాట కేంద్రాలపై దాడులు నిర్వహించి 10 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 4,410 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై షేక్ ఫిరోజ్ ఫాతిమా తెలిపారు. పెద్ద కనుమళ్లలో ఏడుగురిని అదుపులోకి తీసుకుని రూ.2,360 నగదు, సోమరాజుపల్లిలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని రూ.2,050 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

గడప గడప నిధులతో అభివృద్ధి పనులు


వివరాలను తెలియజేస్తున్న పంచాయతీరాజ్ ఏఈ శ్రీహరి

సింగరాయకొండ: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు అయ్యాయని పంచాయతీరాజ్ ఏఈ కోట శ్రీహరి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ కట్టా శోభారాణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు కృషి తో రూ.54 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు ఏఈ చెప్పారు. మండలానికి రూర్బన్ నిధులు సుమారు రూ. 2 కోట్లు ఉన్నాయని మార్చి నెలతో ఈ పథకం గడువు తీరుతుందన్నారు. కావున గడువు లోపు పనులు వెంటనే చేపట్టాలని ఏఈ శ్రీహరి ప్రజాప్రతినిధులకు సూచించారు. జగనన్న లేఅవుట్లకు నిధుల కొరత ఉందని సభ్యులు సభ దృష్టికి తీసుకుని రాగా ఒంగోలు నుంచి ఇసుకను తెచ్చుకోవచ్చని హౌసింగ్ ఏఈ నాగరాజు వివరించారు. శానంపూడి, జరుగుమల్లి మండలం కె బిట్రగుంట నుంచి ఇసుక తెచ్చుకోవటానికి అనుమతులు ఇవ్వాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తమ ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ, ఎంపీడీవో షేక్ జమీఉల్లా, ఏవో శేషారెడ్డి, వైస్ ఎంపీపీ షేక్ షకీల, కనుమళ్ల సొసైటీ చైర్మన్ మలినేని వెంకటేశ్వర్లు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్‌బాషా, ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి, సోమిశెట్టి వాసవీదేవి, సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఉపాధ్యాయులతో 10వ తరగతి పూర్వ విద్యార్థులు

పామూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల కలయిక కార్యక్రమం విద్యార్థుల తీపిజ్ఞాపకాల నడుమ సాగింది. 1999–2000 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో గురువారం నాటి పాఠశాల హెచ్ఎం పిచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. విద్యా సంవత్సరానికి సంబంధించి 51 మంది విద్యార్థులు కార్యక్రమానికి హాజరుకాగా నాటి సంగతులు గుర్తు చేసుకుని మురిసిపోయారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ, నేటి పాఠశాల హెచ్ఎం రవీంద్రనాథ్, పాఠశాల పూర్వవిద్యార్థి, ప్రస్తుత పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుత్తిరమణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వవిద్యార్థుల అపూర్వకలయిక మధురానుభూతిని మిగిల్చిందన్నారు. గడిచిన కాలం ఎంతో మానవత్వంతో కూడిందని, నేడు సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. 23 ఏళ్ల తరువాత ఈ కలయిక జీవితంలో మరువలేనిదన్నారు. ఈసందర్భంగా నాటి ఉపాధ్యాయులను, ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ పీఎండీ రహిమాన్, బొగ్గవరపు రాధాక్రిష్ణమూర్తి, పచ్చిపులుసు రాధాక్రిష్ణమూర్తి, క్రిష్ణారెడ్డి, డి.వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, ఆనందకుమారి, బాపనయ్య, బి.మార్కు, అధ్యాపకులు మస్తాన్‌వలి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయండి


గుడ్లూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

గుడ్లూరు: సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు అంకితభావంతో పనిచేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. స్థానిక సినిమాహాలు సెంటర్ వద్ద ఉన్న గొల్ల కంఠయ్య–లక్ష్మమ్మ కల్యాణ మండపంలో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో గురువారం ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వానికి–ప్రజలకు కన్వీనర్లు, వలంటీర్లు సమన్వయంతో వారధులుగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్లను నియమించామని ఇద్దరు పురుషులు, ఒక మహిళ ఉండేలా నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మూరు కనకారావు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి సైనికుల్లా పని చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు వారి సమస్యలను కూడా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పులి రమేష్, జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ క్రిష్ణయాదవ్, మండల బూత్ కన్వీనర్ కిషోర్, మీడియా అధికార ప్రతినిధి బిల్లా రమణయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు


అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు


మెప్మా సిబ్బంది వేసిన ముగ్గులు పరిశీలిస్తున్న కమిషనర్

కందుకూరు అర్బన్: స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. మెప్మా ఆర్పీలు మున్సిపల్ కార్యాలయ ఆవరణను ముగ్గులతో అలంకరించారు. కమిషనర్ ఎస్.మనోహర్ ముగ్గులను సందర్శించి మెప్మా సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాసమూర్తి, టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీనివాసులు, సిటీ మిషన్ మేనేజర్ కె. ఇంగర్‌సాల్, సీఓ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు అర్బన్: కందుకూరు ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని బి. సెక్టార్ 19వార్డు మంగళిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను సీడీపీఓ అంజమ్మ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను ప్రతిబింబే విధంగా చిన్నారుల వేషధారణలు అలరించాయి. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని భోగి మంటలు వేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా అంజమ్మ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మన ఆచార వ్యవహారాలను పండుగలు వాటి ప్రాముఖ్యతను పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం సంక్రాంతి సంబరాలను డాక్టర్ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది, నర్సులు, ఆశ, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఎంఈవో బీ శివన్నారాయణ, డాక్టర్ ఉజ్వల, సీహెచ్ఓ సోమేశ్వరరావు, ఆరోగ్య పర్యవేక్షకుడు సయ్యద్ మసూద్‌ఆలీ, ఫార్మసిస్టు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని బోధనలు అనుసరణీయం

పామూరు: స్వామి వివేకానందుని బోధనలు అనుసరణీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కొండిశెట్టి వెంకట రమణయ్య అన్నారు. స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలను గురువారం స్థానిక బీజేపీ కార్యాలయంవద్ద కేవీ రమణయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహంచారు. ఈ సందర్భంగా పలువురు వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు కొప్పరపు వెంకట సుబ్బారావు, టి.మున్నా, దేవిశెట్టి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

వైకుంఠ రథం బహూకరణ


శ్మశాన వాటికకు బహూకరించిన వైకుంఠ రథం

కనిగిరి రూరల్: మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి దంపతులు రూ.10 లక్షల విలువైన వైకుంఠ రథాన్ని గురువారం కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం షిర్డీ సాయిబాబా దేవస్థానంలో పూజలు చేశారు. కార్యక్రమంలో దేవకి సుబ్రహ్మణ్యం, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, డాక్టర్ గురుబ్రహ్మం, గోవర్దన్ రెడ్డి, టి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

కనిగిరి రూరల్: మండలంలోని కోడిగుడ్లపాటు గ్రామ సమీపంలోని షారోనా చర్చి నిర్మాణం పదేళ్ల పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కన్వీనర్ సంగు సుబ్బారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

Paper Publication (Substituted Service) FORM NO.14 [See Regulation-33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, VISAKHAPATNAM-530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/244/2017 20-12-2022

UNION BANK OF INDIA, Parchoor Branch, Prakasam District
Versus
M/s. SATYADEVA TOBACCO COMPANY & Others

To,
(CD3) Smt.Nalluri Nageswaramma, W/o Subba Rao, Flat No.302, Satya Arcade, Backside of St.Paul High School, Hakimpeta, Old Boinapalli, Secunderabad, Telangana.
(CD4) Smt.Nalluri Sudharani, W/o Late Rajsekhar, C/o Karanam Krishna Murthy, Muppavaram Road, Inkollu (Post) and Mandal, Prakasam District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM in OA/110/2016 an amount of Rs.2,64,74,068/- (Rupees Two Crore Sixty Four Lakh Seventy Four Thousand Sixty Eight Only) along with pendentelite and future interest @12.65% p.a. with monthly rests from 11.02.2016 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 01/02/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay.
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date 20/12/2022)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

Paper Publication (Substituted Service) FORM NO.14 [See Regulation-33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, VISAKHAPATNAM-530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/18/2020 13-12-2022

UNION BANK OF INDIA, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Yedlapalli Subba Rao & others

To,
(CD1) Sri Yedlapalli Subba Rao, S/o Venkateswarulu, R/o Anubroluvaripalem Village, Korisapadu Mandalam, Prakasam District
(CD2) M/s Ravi Rangaiah Cold Storage Pvt. Ltd., Rep by its Managing Director/ Authorized Signatory, Naguluppalapadu Village & Mandalam, Prakasam District
(CD3) Ravi Hari Babu, S/o Ravi Rangaiah, D.No 3-66, Pamidipadu, Korisapadu, Prakasam District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM in OA/844/2018 an amount of Rs.15,74,875/- (Rupees Fifteen Lakhs Seventy Four Thousand Eight Hundred Seventy Five Only) along with pendentelite and future interest @10.50% per annum with half yearly rests from 28.06.2018 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 17/01/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay.
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

(Given under my hand and the seal of the Tribunal, on this date 13/12/2022)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer